




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మే 11, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




2లో

## సరిహద్దుల్లో కాల్పుల మోత

కశ్మీర్ నుంచి గుజరాత్ దాకా

జమ్మూకశ్మీర్‌లో ఆరుగురి మృతి



2లో

## వ్యూహాత్మకమా.. వెనకడుగా!

కర్రిగుట్టల్లో ఆపరేషన్ కగార్‌కు బ్రేక్ వేసిన కేంద్రం

సీఆర్‌పీఎఫ్ బలగాలు వెనక్కి రావాలని ఆదేశం

## 27న కేరళకు నైరుతి

ఈసారి ముందుగానే పలకరించనున్న రుతుపవనాలు

భారత వాతావరణ శాఖ అంచనా

తమ అంచనా నిజమైతే 2009 తర్వాత తొలిసారి మేలోనే రుతు పవనాలు వచ్చినట్లవుతుందని వెల్లడి

ఈ ఏడాది నైరుతి సీజన్‌లో దేశంలో సాధారణం కంటే ఎక్కువగానే వర్షాలు కురుస్తాయని ఇప్పటికే పేర్కొన్న ఐఎండీ

న్యూఢిల్లీ: నైరుతి రుతుపవనాలు ఈసారి ముందుగానే పలకరించనున్నాయి. సాధారణంగానే జూన్ ఒకటో తేదీన నైరుతి కేరళలోకి ప్రవేశిస్తాయి.

### 72వ మిస్ వరల్డ్ పోటీలకు

# ఘనంగా శ్రీకారం

2లో

### ప్రపంచవ్యాప్తంగా 110 దేశాల నుంచి హాజరు

### వేడుకలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

250 మంది కళాకారులతో కనులపండువగా పేరిణి నృత్యం

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మిస్ వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా

తెలంగాణ సాంస్కృతిక వైభవం కళ్లకు కట్టేలా ప్రదర్శనలు

ర్యాంప్‌పై తళుక్కున మెరిసిన సుందరీమణులు



అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రపంచ సుందరి పోటీలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మిస్ వరల్డ్ 72వ పోటీల ఆరంభ వేడుకలకు వేదికైంది. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ పోటీలు నిర్వహించడం ఇదే ప్రప్రథమం. వేడుకలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'హైదరాబాద్‌కు స్వాగతం, సుస్వాగతం' అంటూ నిర్వాహకులు అచ్చ తెలుగులో పలకరించారు. రామాచారి శిష్యబృందంలోని 50 మంది గాయనీగాయకులు అందెశ్రీ రచించిన రాష్ట్ర గేయం "జయజయహే తెలంగాణ జననీ జయకేతనం" ఆలపించారు.



# విరమణ.. ఉల్లంఘన

### పాకిస్తాన్ రెండు నాల్కల ధోరణి.. కాల్పుల విరమణకు ఒప్పందం

కోరి మరీ కుదుర్చుకున్న దాయాది

డీజీఎంఓ స్థాయి చర్చల్లో అంగీకారం

సాయంత్రం ఐదింటి నుంచే అమల్లోకి

కాసేపటికే మళ్లీ దాడులకు దిగిన పాక్

దుర్మార్గ వైఖరిపై మండిపడ్డ భారత్

విదేశాంగ కార్యదర్శి మిస్రీ హెచ్చరిక

ఒప్పందం కుదిర్చింది అమెరికానే

అంతకుముందు ట్రంప్ అనూహ్య ప్రకటన

ద్వైపాక్షిక ఒప్పందమేనన్న కేంద్రం

న్యూఢిల్లీ: కయ్యానికి కాలుదువ్విన దాయాదికి నాలుగు రోజుల్లోనే తత్వం బోధపడింది. సాయుధ ఘర్షణకు తెర దించుదామంటూ భారత్‌తో కాళ్లబేరానికి వచ్చింది. దాంతో ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. రెండు ప్రభుత్వాలూ దాన్ని ధ్రువీకరించాయి. తమ మధ్యవర్తిత్వమే ఇందుకు కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా భారత్ దాన్ని తోసిపుచ్చింది. పాక్ విజ్ఞప్తి మేరకే ద్వైపాక్షిక చర్చల ద్వారా ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రకటించింది. "శనివారం సాయంత్రం ఐదు గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్ర తలాల్లో పూర్తిస్థాయిలో కొనసాగుతుంది" అని విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ మీడియాకు వెల్లడించారు.



2లో

## వీర సైనికా.. మా గుండెల్లోనే ఉంటావిక

వీరజవాన్ మురళీ నాయక్ భౌతికకాయానికి దారి పొడవునా ప్రజల నివాళి

కల్లి తండాకు పోటెత్తిన ప్రజలు, ప్రముఖులు.. మురళీ త్యాగాన్ని వేనోళ్ల కొనియాడిన వైనం

నేడు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

గోరంట్ల: జమ్మూ కాశ్మీర్‌లో పాక్‌తో పోరాటంలో మరణించిన వీరజవాన్ మురళీ నాయక్ భౌతికకాయం శనివారం రాత్రి శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలో ఆయన స్వగ్రామమైన కల్లి తండాకు చేరుకుంది. నాయక్ భౌతికకాయం శనివారం కాశ్మీరు నుంచి ఢిల్లీకి, అక్కడి నుంచి బెంగళూరులోని



## శ్రీశైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

స్పిల్ వే పునాది కన్నా లోతుకు ప్లంజ్ పూల్

కోతను నిరోధించే సిలిండర్లు శిథిలావస్థకు

తక్షణం పనులు చేపట్టాల్సిన పరిస్థితి

త్వరలో ముఖ్యమంత్రి వద్ద చర్చ

ధ్వంసమైన సిలిండర్లు

2లో

అమరావతి: శ్రీశైలం ప్రాజెక్టులో స్పిల్ వే వద్ద ఏర్పడిన ప్లంజ్ పూల్(పెద్ద గొయ్యి).. ఏప్రాన్ కన్నా దిగువకు విస్తరించింది. ప్రాజెక్టు స్పిల్ వేకు సమాంతరంగా కొద్ది దూరంలో పునాది కన్నా దిగువన గొయ్యి పడింది.

### దేశంకోసం అంతా ఏకతాటిపైకి

# రావడం గొప్ప విశేషం

ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం

ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం

దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్‌ఫెయిత్ కార్యక్రమానికి హాజరైన సీఎం

అమరావతి: మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా నేషన్ ఫస్ట్ నినాదంతో దేశాన్ని కాపాడుకోవాల్సి ఉందని, ఏ సమస్య వచ్చినా భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ శాంతిని ఉగ్రవాదం పట్టి పీడిస్తోందని,



2లో

# అతిథుల కోలాహలం మధ్య రాపర్తి బుచ్చయ్య గౌడ్- రాములమ్మ వివాహ స్వర్ణోత్సవ వేడుక.!







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాపర్తి బుచ్చయ్య గౌడ్ –రాములమ్మ (వివాహ స్వర్ణోత్సవం ) 50 సంవత్సరాల వివాహ బంధం పూర్తి చేసుకున్న సందర్భంగా వారి కుమారులు రాపర్తి వెంకటేష్ గౌడ్, రాపర్తి సురేష్ గౌడ్, రాపర్తి సంతోష్ గౌడ్, కూతురు గంగపురం సరిత ఆధ్వర్యంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో వివాహ స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,

**వివాహ స్వర్ణోత్సవ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్**

రాపర్తి బుచ్చయ్య గౌడ్ – రాములమ్మకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాల వివాహ బంధం లో గీతా కార్మిక వృత్తిలో కొనసాగుతూ జీవితంలో కష్ట నష్టాలను ఓర్చుకొని తమ పిల్లలకు నాణ్యమైన విద్యను సమకూర్చు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన రాపర్తి బుచ్చయ్య గౌడ్ దంపతులకు అభినందనలు తెలిపారు,

రాష్ట్ర, జిల్లా, మండల,గ్రామీణ స్థాయి గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల వివాహ వైవాహిక జీవితంలో కష్ట నష్టాలు ఓర్చుకొని, కల్లుగీతా కార్మికుడు రాపర్తి బుచ్చయ్య గౌడు, నాడు ఆదాయం లేని రోజుల్లో తన నలుగురు సంతానాన్ని ఉన్నత విద్యావంతులను చేసిన ఘనత రాపర్తి బుచ్చయ్య గౌడ్ అని అన్నారు, వివాహ స్వర్ణోత్సవానికి హాజరైన పలు రాజకీయ నాయకులు మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, రాచకొండ రవీంద్ర చారి, గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు సామాజికవేత్త, ఉప్పల లింగస్వామి, కొండ యాదగిరి గౌడ్,అక్బర్ అలీ, ఈ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, సతీష్, మైనార్టీ నాయకులు సంఘ సేవకులు,ఎండి రహీం షరీఫ్, నీళ్ల లింగస్వామి, కాటమయ్య దేవాలయ చైర్మన్ రాపర్తి కర్ణాకర్ గౌడ్, తెలంగాణ బిక్షం, సగర భగీరథ ఆత్మ గౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్, పాలకుర్ల యాదగిరి గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్, ఉప్పల శీను, డాక్టర్ వెంకటేష్, పాత్రికేయులు చిలువేరు వీరేశం, సింగం కృష్ణ, తదితర ప్రముఖులు పాల్గొన్నారు భాగ్యనగరం నుంచి విచ్చేసిన, రంగారెడ్డి జిల్లా డిగ్రీ కళాశాలల విద్యావేత్తలు, పలువురు హైకోర్టు న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

**రాపర్తి బుచ్చయ్య గౌడ్ రాములమ్మ కుటుంబ సభ్యులు**

రాపర్తి వెంకటేష్ గౌడ్– సౌందర్య, రాపర్తి సురేష్ గౌడ్– ఉషశ్రీ, రాపర్తి సంతోష్ గౌడ్– సాగరిక, గంగాపురం సరిత –లింగస్వామి, మనవలు –శ్రీ జన్ గౌడ్, సాన్విక గౌడ్, భౌమిక్ గౌడ్, కుష్వంత్ గౌడ్, రియాన్స్ గౌడ్, క్రిత్యాగౌడ్, కేతన్ గౌడ్, గీతాన్స్ గౌడ్, రాపర్తి వారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



## మనది ధర్మ యుద్ధం భారత్ ఎప్పుడూ తప్పు చేయదు

**బిభారత్ మాతాకీ జై నినాదాలతో మారుమోగిన బడంగ్‌పేట్**

**దేశం కోసం సైన్యం కోసం..మనమందరం కలిసి నడుద్దాం,.. సబితాఇంద్రారెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి...మే 10 :

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా "భారత త్రివిధ దళాల సారథ్యం" లో చేపట్టిన "ఆపరేషన్ సిందూర్ " కు మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బడంగ్ పేట్ అంబేద్కర్ విగ్రహం నుండి బాలాపూర్ చౌరస్తా వరకు జరిగిన సైనిక సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సైనిక సంఘీభావ ర్యాలీకి మహేశ్వరం నియోజకవర్గము నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చి త్రివర్ణ పతాకంను చేతభూని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈసందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రభుత్వం నిర్వహించిన సైనిక వైమానిక దాడులను స్వాగతిస్తున్నామని అన్నారు..ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్థాన్ జరిపిన దాడుల్లో దేశ రక్షణకై అమరుడైన జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వీరుడా నీకు వందనం..అని అన్నారు సైన్యం కోసం..దేశం కోసం.. మనము అందరం కలిసి నడుద్దాం . సరిహద్దుల్లో రేయింబవళ్లు.. ప్రాణాలకు తెగించి.. కుటుంబాన్ని వదలి.. దేశం కోసం, మన కోసం పోరాడుతున్న సైనికులకు అండగా కలిసి నడుద్దాం భారత్ ఆర్మీ కొట్టిన దెబ్బకు కుప్పకూలిన పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ,.. యుద్ధానికి కాలు దువ్వుతున్నది పాక్ ప్రభుత్వం కాదు... ఎందుకంటే వారి పరిస్థితి మీద అక్కడి ప్రభుత్వానికి ఒక అంచనా ఉంది...ఆపరేషన్ సింధూర్ తరువాత ఉగ్ర వాద సంస్థలన్నీ కూడా భారత్ పై ప్రతీకారం కోసం తహతహ లాడుతున్నాయి... అక్కడి మిలటరీ మొత్తం కూడా ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్ళిపోయింది పాకిస్తాన్ మిలిటరీ అక్కడి ప్రభుత్వం మాట కంటే ఉగ్ర సంస్థలకు ఎక్కువ విలువ ఇస్తుంది...వారితో కలిసి పని చేస్తుంది ... ఆపరేషన్ సింధూర్ లో మరణించిన ఉగ్రవాదుల అంతక్రియలకు పాక్ మిలిటరీ హాజరయిన విషయాన్ని ప్రపంచ దేశాల ముందు తీసుకెళ్లి మన దేశం విజయం సాధించింది...పాకిస్తాన్ ఉగ్రవాదులకు అడ్డా అని మరోసారి నిరూపించింది...అందుకే ప్రపంచ దేశాలు సైతం మన దేశానికి ఈ సమయంలో మద్దతుగా నిలుస్తున్నాయి అని ఆమె తెలిపారు కాబట్టి ఈ యుద్ధం సామాన్య పాకిస్తాన్ ప్రజల మీద కాదు... దశాబ్దాలుగా భారతీయుల మీద కుట్రలు చేస్తూ ఎంతో మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల మీద..కాళ్ల పారాణి ఆరకుండానే వాళ్ళ కళ్ళ ఎదుట భర్తలను చంపి తమ రాక్షసత్వాన్ని చాటుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ దుశ్చర్యకు ఖండిస్తూ కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ అనే మహిళల నాయకత్వంలో పాకిస్తాన్ పై దాడి చెయ్యడం ప్రాధాన్యతను సంతరించుకుందని హర్షం వ్యక్తంచేశారు. ఇక ముందు పాకిస్తాన్ తో దీర్ఘకాలిక యుద్ధం జరిగినా కూడా దేశంలోని ప్రజలంతా కులమత ప్రాంతాల కతీతంగా సైనికులకు అండగా ఉండాలని సబితా ఇంద్రారెడ్డి సూచించారు.ప్రపంచ దేశాల మద్దతు కూడా మనకు అండగా ఉండడం సంతోషకరమన్నారు. పహల్గాం నెత్తుటి గాయానికి దీటైన జవాబిచ్చిన భారత సైన్యం ధైర్యసాహసాలకు జేజేలు తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్ పేరు తో పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలు కూల్చిన భారత సైన్యానికి సబితా ఇంద్రా రెడ్డి అందరి తరపున సెల్యూట్ చేస్తూ జై హింద్!జై భారత్, జైజై భారత్ అని అన్నారు. ఈ యొక్క సైనిక సంఘీభావ ర్యాలీలో మహేశ్వరం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, ప్రజలు, ముఖ్యంగా మహిళలు వేలాదిగా పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎం.ఎల్.ఏ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 10

రాయికల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కన్నేవని మల్లారెడ్డి కూతురు సంజన రెడ్డి మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. రాయికల్ పట్టణానికి చెందిన మామిడి సంజీవ్ నానమ్మ మామిడి రాజవ్వ ప్రమాద వశాత్తూ బావి లో పడి మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వారి వెంట నాయకులు కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్, గన్నె రాజీ రెడ్డి, మహేంద్ర బాబు, అచ్యుత రావు, రవీందర్ రెడ్డి, లక్ష్మి నారాయణ, చంద్ర తేజ, గూడ గంగారెడ్డి, పి ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు, రమణ రావు, బద్దం సంజీవ్,తదితరులు ఉన్నారు.



## నేడు మదర్స్ డే సందర్భంగా ఓ మాతృమూర్తిపై ప్రత్యేకం

మిర్యాలగూడ , మే 10:–( వార్త మిర్రర్ ) తను డాక్టర్ కాలేక పోయిన తన ముగ్గురు సంతానాన్ని డాక్టర్లు చేసిన మాతృమూర్తి ఆశయ సాధనపై మదర్స్ డే నాడు వెలుగు చూసింది. మిర్యాలగూడ పట్టణం సీతారాంపురం నివాసి అయిన రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ గులాం సుభాని సతీమణి మహిముదా బేగం చదువుకున్న సమయంలో డాక్టర్ కావాలనుకున్నారు. తన నలుగురు సంతానంలో అందరికీ ఉన్నత చదువులు చదించుకుని, అందులో ఒకరిని ఎఫ్సిఐ అసిస్టెంట్ మేనేజర్, ముగ్గురు ప్రభుత్వ డాక్టర్లు అయ్యారు. ఆమె కన్న కల నిజం చేసుకున్నారు. పెద్ద కుమారుడు షేక్ లతీఫ్ నాచారం ప్రభుత్వ ఆసుపత్రిలోడాక్టరుగా, రెండో కుమారుడు షేక్ గులాం ఫరీద్ ఎఫ్సిఐలో అసిస్టెంట్ మేనేజర్, మూడో కుమారుడు షేక్ మోయిజ్ మిర్యాలగూడ మండలం ఆలగడప పీహెచ్సీ ప్రభుత్వ డాక్టర్, వసీమా తబస్సుం కొత్తగూడెం సింగరేణి కాలరీస్ ఆసుపత్రిలో డాక్టర్ గా పని చేస్తున్నారు. వారు తమ మాతృమూర్తి తమ ఎదుగులకు చేసిన కృషిని శ్లాఘిస్తున్నారు.

# దేశంకోసం అంతా ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రవాదం, ఉగ్రవాదం దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజ్ భవన్‌లో శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ ఫెయిత్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండ సృష్టించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదు... దేశ శాంతి సుస్థిరతను దెబ్బతీసే అంశం. మనందరం కులమతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఉగ్రదాడిని ఖండించాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాధను ఎవరూ తీర్చలేరు. ఉగ్రవాదుల కాల్పుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు చనిపోయారు. మన దేశం ఉగ్రవాదంపై పోరాడుతోంది. పహల్గాం కాల్పుల తర్వాత సరిహద్దుల్లో ఐదారు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ సమయంలో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలారు. తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని చనిపోతానని చెప్పి వీరోచితంగా పాకిస్తాన్‌తో పోరాడి మురళీనాయక్ చనిపోయారు. ఇతర దేశాలను దెబ్బతీసే ఆలోచన భారతదేశం చేయదు. మనదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే ఎవరైనా మనమీదకు వస్తే గట్టిగా సమాధానమిస్తాం. ప్రజల్ని బాధపెట్టే తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎప్పటికీ ఉపేక్షించం. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశంకోసం పని చేస్తామని చెప్పాయి. ప్రజాస్వామ్యంలో విభేధాలు ఉండొచ్చు, అభిప్రాయలు, సిద్ధాంతాలను ఏకీభవించకపోవచ్చు. కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఎప్పుడూ వెనకడుగు వేసిన సందర్భాలు లేవు. మత విధ్వేషాలు లేని రాష్ట్రం ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. దేశ రక్షణలో ప్రాణాలు పోగొట్టుకున్న సైనికుల త్యాగాన్ని మనం గుర్తు చేసుకుని సంఘీభావంగా ఉండాలి. భారతదేశం చేసే పోరాటానికి సంఘీభావాన్ని తెలియజేయాలి. సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలు ఐదారు రోజుల బాంబుల మోతతో ఇబ్బందులు పడ్డారు. చదువుకునే విద్యార్థులు స్వరాష్ట్రాలకు తిరిగొచ్చారు. శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు భారత్–పాక్ దేశాల ఆర్మీ చీఫ్‌లు మాట్లాడుకుని కాల్పుల విరమణ చేయాలని నిర్ణయించారు. ఈ పిలుపు కూడా ముందు పాకిస్తాన్ నుంచి రావడంతోనే భారత్ అంగీకరించింది. మన దేశానికి యుద్ధం చేయాలనే ఆలోచన లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తామని కేంద్రం తెలిపింది. రెండు దేశాల ప్రతినిధులు 12వ తేదీన సమీక్ష చేసుకుంటామని ప్రకటించాయి.

# శ్రీశైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

కోతను నివారించేందుకు ఏర్పాటు చేసిన స్టీలు సిలిండర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. జాతీయ డ్యాం భద్రతా అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కూడిన నిపుణుల బృందం ఇటీవల ప్రాజెక్టును సందర్శించి తక్షణం చేపట్టాల్సిన పనులపై సిఫారసులు చేసింది. శ్రీశైలం ప్రాజెక్టులో భద్రతా పనుల్లో జాప్యంపై అసంతృప్తి వ్యక్తంచేసింది. రెండు తెలుగు రాష్ట్రాలకూ కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు భద్రత పనులు జగన్ సర్కారు హయాం నుంచి ఆలస్యమవుతూ ఉన్నాయి. 2022లో ఒకసారి, 2024లో ఒకసారి జాతీయ డ్యాం భద్రత అథారిటీ ఈ ప్రాజెక్టును సందర్శించి, పలు సిఫారసులు చేసింది. వాటి ఆధారంగా చేపట్టాల్సిన పనుల్లో అడుగు ముందుకు పడటంలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్రం ఈ ప్రాజెక్టు పరిస్థితిపై జాతీయ డ్యాం భద్రతా అథారిటీకి ఫిర్యాదు చేయడం, అథారిటీ ఛైర్మన్‌ను రాష్ట్రానికి వచ్చి ప్రాజెక్టును సందర్శించాలని ఏపీ కోరడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీఎం చంద్రబాబు వద్ద త్వరలో జలవనరుల శాఖ అంశాలపై సమావేశం ఉంది. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు భద్రతా పనులపైనా చర్చించనున్నారు.

**నీటి ప్రవాహంతో కోత...**

శ్రీశైలంలో ఏప్రాన్ 169 మీటర్ల వద్ద ఉంటే ప్లంజ్ పూల్ 122 మీటర్ల వరకు ఉంది. అంటే ఏప్రాన్ కన్నా లోతుకు దాని సమాంతరంగా ఈ గొయ్యి ఉంది. అది విస్తరిస్తూ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టులో అత్యంత లోతైన ఫౌండేషన్(పునాది) తొమ్మిదో బ్లాకులో 134 మీటర్ల వద్ద ఉంది. ప్రస్తుతం ప్లంజ్ పూల్ దాని కన్నా 12 మీటర్ల లోతులో ఉందని గుర్తించారు. ప్రస్తుతానికి ప్రమాదం లేదని డ్యాం భద్రతా నిపుణులు పేర్కొన్నా ప్లంజ్ పూల్ విస్తరించకుండా చర్యలు అవసరమని చెబుతున్నారు. స్పిల్ వే మీదుగా ఉధృతంగా వచ్చి పడే నీటి ప్రవాహం వల్ల తీవ్ర కోత ఏర్పడుతోంది. క్రమంగా గొయ్యి పెరుగుతోంది. 1984లో ప్రారంభ దశలోనే ఈ సమస్యను గుర్తించారు. స్పిల్ వే ఫౌండేషన్(పునాది)కు, ఏప్రాన్‌కు నష్టం జరగకుండా చూడాలని భావించారు. ఏప్రాన్ పక్కనే స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేయాలని అప్పట్లో నిర్ణయించారు. అందుకు అనుగుణంగా 1.98 వ్యాసం, 18 మీటర్ల ఎత్తుతో 62 సిలిండర్లలో కాంక్రీటు నింపి 1985–87 మధ్య ఏర్పాటు చేశారు. ఆ సిలిండర్లలో 20 ధ్వంసమైనా వాటిని మార్చలేదు. ధ్వంసమైన సిలిండర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్లంజ్ పూల్... స్పిల్ వే ఫౌండేషన్ దాకా విస్తరించకుండా ఉంటుందని తాజాగా నిపుణులు పేర్కొన్నారు. 12 సిలిండర్లు పూర్తిగా, మరో 8 సిలిండర్లు పాక్షికంగా శిథిలమయ్యాయి. ఏప్రాన్‌లోకి రహదారి నిర్మించాల్సి ఉంది. స్పిల్ వే దిగువన ఎడమ, కుడి కొండ గట్లు జారిపోతున్నాయి. ఈ కొండల వాలుకు క్రీటింగు చేయాల్సి ఉంది. డ్రిప్ కింద రూ.200 కోట్ల అంచనాతో తొలి విడత పనులు చేపట్టేందుకు ప్రతిపాదించినా ముందడుగు పడటం లేదు. డ్రిప్ పథకాన్ని వినియోగించుకోవాలా, లేదా అన్న విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ఎటూ తేల్చడం లేదు. 2024లో రూ.14.70 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి... రూ.2 కోట్లే విడుదల చేశారు. ప్రస్తుతం కొన్ని పనులు జరుగుతున్నాయి. కీలక పనులకు నిధులు అవసరం.

# వ్యూహాత్మకమా.. వెనకడుగా!

హైదరాబాద్: ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల కీలక స్థావరాల్లోకి దూసుకెళ్లి, గత కొన్ని నెలలుగా తీవ్రస్థాయిలో విరుచుకుపడుతూ ఇప్పటివరకు పదుల సంఖ్యలో మావోయిస్టులను మట్టుబెట్టిన కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు ప్రస్తుతం వెనక్కి తగ్గాయి. తెలంగాణ%–%ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రిగుట్టల్లో వేలాది మంది సాయుధ పోలీస్ బలగాలతో భారీ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌కు బ్రేక్ వేసింది. సీఆర్‌పీఎఫ్ బలగాలు వెనక్కి రావాలని కేంద్ర హెూంశాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి.

ఆదివారం సాయంత్రం (మే 11న)లోపు సరిహద్దు హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇది కేంద్ర బలగాల వ్యూహాత్మక ఎత్తుగడా? లేక మావోయిస్టులు ఇప్పటికే చర్చలకు సిద్ధమని ప్రకటించడం, శాంతి చర్చల కోసం పౌరహక్కుల నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేయడం, ఇందుకు రాజకీయ పార్టీల నుంచి మద్దతు క్రమంగా పెరుగుతుండటంతో కేంద్రం 'కగార్'పై పునరాలోచనలో పడిందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా తొలగిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పలు సందర్భాల్లో ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర సాయుధ, స్థానిక పోలీసు ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. తెలంగాణ%–%ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో తెలంగాణ వైపు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలు, ఛత్తీస్‌గఢ్ వైపు సుక్మా, బీజాపూర్ జిల్లాల్లోని కర్రిగుట్ట అడవులు మావోయిస్టులకు కీలక స్థావరంగా ఉన్నాయని గుర్తించాయి. సీఆర్‌పీఎఫ్, కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్), డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ కలిపి సుమారు 24 వేలమంది భద్రతా బలగాలు ఈ ఏడాది ఏప్రిల్ నాలుగో వారంలో ఆ ప్రాంతంలో ఆపరేషన్ మొదలుపెట్టాయి. డ్రోన్ కెమెరాలు, హెలికాప్టర్లు, స్మోక్ బాంబులు, ఫ్లాష్ బాంబులను వినియోగిస్తూ లోనికి దూసుకెళ్లాయి. మావోయిస్టులు అమర్చిన ల్యాండ్‌మైన్‌లు, బీర్ బాటిల్ బాంబులు వంటి పేలుడు పదార్థాలను బాంబు స్క్వాడ్‌లు నిర్వీర్యం చేశాయి.

## 27న కేరళకు నైరుతి

అంతకంటే ముందుగా మే 27వ తేదీనే కేరళను తాకే అవకాశాలున్నాయని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) శనివారం తెలిపింది. అదే జరిగితే 2009 తర్వాత మొదటిసారిగా రుతు పవనాలు మేలోనే వచ్చినట్లవుతుందని పేర్కొంది. 2009లో చాలా ముందుగా అంటే మే 23వ తేదీనే భారత ప్రధాన భూభాగాన్ని తాకాయి. సాధారణంగా జూలై 8వ తేదీకల్లా దేశం మొత్తానికి రుతుపవ నాలు వ్యాప్తి చెందుతాయి.తిరిగి సెప్టెంబరు 17వ తేదీన వాయువ్య భారతం నుంచి ఉపసంహరణ మొదలై అక్టోబర్ 15కల్లా ముగుస్తుంది. గతేడాది మే 30న, అంతకు ముందు 2023లో జూన్ 8న కేరళను రుతుపవనాలు తాకాయి.

# గుండేపోటుతో ఉపాధిహామీ కూలీ మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 9

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు రాములు అనే ఉపాధి హామీ కూలి గుండె పోటుతో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. వారి వివరాల ప్రకారం మృతుడు రాములు ఈ నెల 8న ఉదయం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పథకం పనికి వెళ్ళాడు. అక్కడే పని చేస్తుండగా సుమారు 9గంటల సమయంలో గుండెలో నొప్పి రావడంతో పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ సూచన మేరకు కుటుంబ సభ్యులు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ సైతం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదర బాద్ గాంధీ ఆసుపత్రి కి తరలించారు. కాగా శనివారం అనగా ఈ రోజు ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా మృతుడు కుటుంబం పేద కుటుంబం కావున కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నిరుద్యోగులకు శుభవార్త.!

## ఆర్మీలో చేరాలని భారత సైన్యం కీలక ప్రకటన

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఇండియన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. టెరిటోరియల్ ఆర్మీ (ప్రాదేశిక సైన్యం)లో ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.టెరిటోరియల్ ఆర్మీ ఆఫీసర్ పరీక్షా నోటిఫికేషన్ ఆన్ లైన్ లో మే 12న విడుదల కానుండగా.. ఈ ఉద్యోగం కోసం భారత పౌరులు దరఖాస్తులు చేసుకోవాలని ఇండియన్ ఆర్మీ కోరింది. ఆర్మీ ఆఫీసర్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోవాలని భావించేవారు అఫీషియల్ వెబ్ సైట్ నుంచి అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకోవాలని.. ఇందులో అర్హతలకు సంబంధించి అన్ని వివరాలు పొందుపరిచి ఉంటాయని తెలిపింది.డిగ్రీ విద్యార్హత కలిగిన 18 ఏళ్ల నుంచి 42 ఏళ్ల వయసు లోపు పరుషులు, మహిళలు ఈ ఉద్యోగాలకు అర్హులు. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు శారీరకంగా, మెడికల్ గా ఫిట్ నెస్ కలిగి ఉండాలని భారత సైన్యం సూచించింది. మే 12 నుంచి జూన్ 10 వరకు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఇండియన్ ఆర్మీ తెలిపింది.



## భారత వీర జవాన్ల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని వేద పండితులచే మహా యజ్ఞం

### సుదర్శన హెూమం నిర్వహిస్తున్న -మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రామంతపూర్ లో “దేశం కోసం ధర్మం కోసం” దేశ సమైక్యత పరిరక్షణ కొరకు ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఉగ్రవాదులను మట్టు పెట్టడం కొరకు భారతదేశ శక్తిని చాటడం కొరకు వీర జవాన్ల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం కొరకు సుదర్శన చక్ర హెూమం, నరసింహ చక్ర హెూమం నిర్వహించారు, వేద పండితులు, రిత్వికులు, విజయవంతంగా మహా యజ్ఞాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



## రబీ సీజన్ లో ఐకేపి కేంద్రాల ద్వారా నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### సబ్ కలెక్టర్ ఎం నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, మే 10:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు రబీ సీజన్ ఐకేపి ధాన్యం కేంద్రాల ద్వారా సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసినట్టు నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ లో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో సుమారు 5.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యమని ఇంకా లక్షన్నర టన్నులు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. సుమారు 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని, రైతులకు చేల్లింపులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ ఐకెపి ధాన్యం కస్టమ్ రైస్ మిల్లింగ్ (సిఎంఆర్) 98 శాతం పూర్తి అయ్యిందని, 2 శాతం మాత్రమే మిగిలి ఉందని ఆయన తెలిపారు. సిఎంఆర్ బియ్యం పౌరసరఫరాల శాఖ దిగుమతి చేసుకుందని ఆయన తెలిపారు.

# నెల్లికల్ లిఫ్టు ఇరిగేషన్ భూ సేకరణ పూర్తయినందున తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మిర్యాలగూడ మే 10:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ నియోజకవర్గం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనీ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కింద భూసేకరణ పూర్తయినందున తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శనివారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు.నెల్లికల్ లిఫ్టు ఇరిగేషన్ కు సంబంధించి పిఎన్ పూర్తయినందున బిల్లుల చెల్లింపును, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణ పేపర్ నోటిఫికేషన్ ఇదివరకే జారీ చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన చెల్లింపులు చేయాల్సి ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ ఛార్జీలపై సైతం ఈ సందర్భంగా సమీక్షించి సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. నిడమనూరు చెరువుకు నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ నుండి నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నిడమనూరు ట్యాంకుకు ఓటి ద్వారా నీళ్లు నింపేందుకు ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి దున్నపోతులగండి, బొత్తలపాలెం, వీర్లపాలెం భూసేకరణ తో పాటు, రెండు లిఫ్టులకు ఇది వరకే ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినందున తదుపరి ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కుందూరు జయవీర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గాలలో పెండింగ్లో ఉన్న ఎత్తిపోతల పథకాల పనులను, భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇరిగేషన్ ఎస్ఈ మల్లికార్జున్, ఈఈ కరుణాకర్, డిఈ కేశవ్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కడ్తాల్ మండల కేంద్రంలో వీర జవాన్లకు ఘన నివాళులు



కల్వకుర్తి మే 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- భారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు కడ్తాల్ మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. జాతీయ జెండాలతో పార్టీలకు అతీతంగా భారీ ర్యాలీ నిర్వహించి సైనికులకు తాము ఉన్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా దశరథ నాయక్ మాట్లాడుతూ పాకిస్తాన్ పై వీరుచుకో పడ్డారు దేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో సరైన బుద్ధి చెబుతుందని అన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ క్షమాపణ చెప్పి వెనకడుగు వేయకపోతే భారత్ చేతిలో కుక్కచావు చావడం ఖాయం అని అన్నారు. పాకిస్తాన్ ని మట్టి లో కల్పించడానికి భారతదేశ సైనికులు అవసరం లేదని కేవలం భారతదేశంలో ఉన్న మహిళలే చాలని అన్నారు భారత మహిళలు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే పేరే ఉండదని తెలిపారు. భారతదేశం ఎవరి జోలికి వెళ్ళదని తన జోలికి ఎవ్వరు వచ్చిన వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్, సచిన్ యాదవుల మరణం వృధా కానివ్వమనీ దానికి ప్రతి కారం కచ్చితంగా భారత సైన్యం తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ లోకేష్ నాయక్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ రాందాస్ నాయక్ పాండు నాయక్ మన్యా నాయక్ రెడ్డి నాయక్ రవీందర్ రెడ్డి రామచంద్రయ్య భగీరథ జైపాల్ నాయక్ కళ్యాణ్ నాయక్ రమేష్ నాయక్ సరియా నాయక్ శీను నాయక్ శివరాం శ్రీకాంత్ శ్రీను అంజి సోమ్లా కుమార్ సక్రు శ్రీకాంత్ నాయక్ రాజు బిచ్చ మధు సురేష్ సతీష్ శ్యామ్ శంకర్ రవి నాయక్ మహేష్ వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద మతవిద్వేషాలను రగిలించే కుట్రలను తిప్పికొట్టాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ మే 10:-( వార్త మిర్రర్) మతవిద్వేషాలు రగిలించే ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండో-పాక్ యుద్ధం వల్ల ఇరుదేశాలకు నష్టం వాటిల్లుతుందని యుద్ధాన్ని నివారించేందకు శాంతి చర్చలకోసం అంతర్జాతీయ సమాజం, కదలాలని కోరారు. ఉగ్రవాదులు విచక్షణరహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక టూరిస్టులను హత్యచేయడం భారతీయులందరిని కలిచివేసిందని, ఇది దుర్మార్గ చర్య అన్నారు. అందుకు పాకిస్థాన్ కనీస పశ్చాతపం ప్రకటించకపోవడం, కాల్పుల ఘటనకు బాధ్యులైన ఉగ్రవాదులను ఇండియాకు అప్పగిస్తామని చెప్పక పోవడంతో భారత్ అనివార్యంగా చర్యలకు దిగిందన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధంతో ఆస్తినష్టం, ప్రాణ నష్టం సంభవించే అవకాశం వుందని దీనిని నివారించేందుకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలన్నారు. యుద్ధ సమయంలో దేశంలో మత విద్వేశాలు రగిలించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేసే అవకాశం వుందని ఇలాంటి ఘటనల పట్ల అప్రమత్తంగా వుండి ఐక్యతతో మతతత్వ, ఉగ్రవాద కుట్రలను తిప్పి కొట్టాల న్నారు. యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు, ప్రజలకు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. యుద్ధం కారణంగా దేశంలో పౌరులకు, ఆస్తులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి చర్చలు చేసి యుద్ధాన్ని నివారించాలని సిపిఎం పార్టీ ఆకాంక్షిస్తోందని అన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి,జిల్లా నాయకులు, పాదూరి శశిధర్రెడ్డి, రేమిడల పరుశు రాములు, ఎండి అంజాద్, తిరుపతి రాంమూర్తి పాదూరి గోవర్ధనా,రామారావు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### డంపింగ్ యార్డ్, షాదీఖానాలకు స్థలాలను ఎంపిక చేయాలని ఆదేశాలు



మిర్యాలగూడ మే 10:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన టియుఎఫ్ఐడిసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులపై సమీక్షించారు. ముందుగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పట్టణంలో షాదీఖాన కు ఎంపికచేసిన స్థలాన్ని, తడకమళ్ళ క్రాస్ రోడ్డును తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం సమీక్షిస్తూ షాదీఖాన పనులు మొదలుపెట్టాలని, అయితే ప్రస్తుతం ఉన్న స్థలం సరిపోనందున పక్కనే ఉన్న స్థలాన్ని సేకరించేందుకు /ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలోని తడకమళ్ళ క్రాస్ రోడ్డు వద్ద నిర్మాణాల వల్ల ట్రాఫిక్ కు అంతరాయంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాటిని సరి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే పట్టణంలో బ్లాక్ స్పాట్స్ ను /గుర్తించి ప్రతిపాదిస్తే రోడ్లు భవనాల శాఖ ద్వారా సరి చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగో వార్డులోనీ /డంపింగ్ యార్డ్ 6 ఎకరాలలో ఉన్నందున అది సరిపోనందున పట్టణానికి దూరంగా స్థలాన్ని గుర్తించాలని ఆమె అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో నలుగురు శానిటేషన్ కార్మికులను ఇండోర్ పంపేందుకు సమావేశంలో నిర్ణయించడం జరిగింది. సమావేశంలో టెండర్ల జారీ, కోర్టు కేసుల పరిష్కారం, తదితర అంశాలపై సమీక్షించారు. మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తాగునీరు, పారిశుద్ధ్యంతో పాటు అన్ని రకాల విధులు నిర్వర్తించాలని, అన్ని పనుల నిర్వహణపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచే విషయంపై లేఖ రాయాలని అన్నారు. పట్టణంలోనీ నార్కట్ పల్లి- అద్దంకి రహదారిపై బ్లాక్ స్పాట్లను రోడ్డు భద్రత కింద సరిచేసేందుకు ప్రతిపాదనలను పంపించాలన్నారు. మున్సిపల్ పరిధిలో దుకాణాల తదితర కోర్టు కేసులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదించాలని చెప్పారు. ఆర్ అండ్ బి ఫ్లైఓవర్ సమస్యలు ఆర్ అండ్ బి ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు? మున్సిపల్ కమిషనర్లమహమ్మద్ యూసుఫ్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, స్థానిక తహసిల్దార్ సంతోష్ కిరణ్? ఎంపిడిఓ ఏం. శేషగిరిశర్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పివి రావు ఆశయ సాధన కోసం మాలలు కృషి చేయాలి.

### మాల మహానాడు మండల అధ్యక్షులు జువ్వి నరసింహ.



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 10 చౌటుప్పల్ మండల కేంద్రంలోని పివి రావు ఆశయ సాధన కోసం మాలలు కృషి చేయాలని మాల మహానాడు చౌటుప్పల మండల అధ్యక్షులు జువ్వి నరసింహ కోరారు. మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పివి రావు 73వ జయంతిని శనివారం చౌటుప్పల్ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ముందు పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వి నరసింహ మాట్లాడుతూ జీవితాంతం మాలల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప నేత పీవీ రావు అని కొనియాడారు రాజ్యాంగ విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తే పివి రావు నాయకత్వం లో అనేక పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు. మాలల కోసం పీవీ రావు ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి సంగం నర్సింగరావు, నాయకులు జువ్వి రఘుపతి, కట్ట శంకరయ్య, గోలి స్వామి నామ బాలరాజు, జువ్వి శివ, వల్లబోతు భాస్కర్, సుంకరి హరినాథ్, మనే కుమారస్వామి, నామ సురేష్,ఈసం మహేష్, అనిమల్ యాదయ్య కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించే సరస్వతి దేవిలా పెంచుతుంది అమ్మ.



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తన గర్భం నుండి భూమి మీదకి తీస్కుకొచ్చి లోకాన్ని పరిచయం చేస్తుంది అమ్మ..! కనులు తెరిచిన క్షణం నుంచి చివరి దుప్పటి కప్పుకొనే వరకు బంధం కోసం కుటుంబం కోసం అందరికి ఆత్మీయత పంచి, అహర్నిశలు కష్టించి, తన ఇంటిని నందనవనం చేస్తుంది అమ్మ..! నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించేసరస్వతీ దేవిలా పెంచుతుంది అమ్మ..! గురువులా లోకం పోకడలు, నవసమాజనిర్మా ణానికి అవసరమైన అన్ని అర్హతలుకలిగి ఉన్న ఒక బాధ్యత గల పౌరురాలుగా,పౌరుడిగా పెంచుతుంది అమ్మ..! తొలి అడుగు తానై నడిపిస్తు మంత్రిగా,మార్గదర్శిగా లోపాల్ని సరిదిద్దుతూ మన జీవితానికి పునాదులు ఏర్పరుస్తు పెంచుతుంది అమ్మ..!పచ్చని చెట్ల మధ్య గంతులు వేసే జింకపిల్లలా పెంచుతుంది అమ్మ..తరతరాల చరిత్రకు సాక్ష్యం అమ్మ, అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదు. అమ్మ లేకపోతే అసలు సృష్టే లేదు".. కంటిపాపలా కాపాడే అమ్మకి మాతృ దినోత్సవ శుభాకాంక్షలతో శీర్షిక: మంజుల పత్తిపాటి (కవయిత్రి).మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.యాదాద్రి భువనగిరి జిల్లా



## రాష్ట్రంలో అందాల పోటీలను నిలిపివేయాలి

కల్వకుర్తి మే 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలను వెంబడే నిలిపివేయాలని భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఒకవైపు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ పైన యుద్ధం చేస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణలో పోటీలు నిర్వహించడం చాలా బాధాకరమైన విషయమని భారతదేశంలో ఐపీఎల్ (క్రికెట్) మ్యాచ్ నిలిపివేసి క్రీడాకారులు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడ్డారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరైనది కాదు. కాబట్టి వెంటనే అందాల పోటీలు నిలిపివేసి కేంద్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### పాకిస్తాన్ పై ప్రేమ ఉంటే మీరు కూడ ఆ దేశం వెళ్లిపోవచ్చు

### అందుకు తగిన ఏర్పాట్లు చేయడానికి నేను సిద్ధం

### పాలకూర రవి గౌడ్

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...

పెహల్గాంలో అమాయకులపై పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు దాడి చేసి అతి కిరాతకంగా చంపితే సానుభూతి కూడా చూపెట్టనీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు పాకిస్తాన్ వాళ్ళపై ప్రేమ చూపెట్టడం ఏంటని ఆ పార్టీ నాయకులపై బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవి గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు..ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ..పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలోకి చొరబడి అమాయకులైన ప్రజలను మతం పేరు అడిగి హిందువులను లక్ష్యంగా చేసుకొని చంపితే కనీసం సానుభూతి కూడా చూపించని భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి..నిన్న ప్రెస్ మీట్ పెట్టీ పాకిస్తాన్ పౌరులు అమాయకులు అని దగుల్బాజీ మాటలు మాట్లాడటం సిగ్గుచేటని రవి గౌడ్ విమర్శించారు.. పహల్గాం లో జరిగిన దాడికి ప్రతీకారచర్యగా పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై సింధూర్ ఆపరేషన్ తో భారత్ ఆర్మీ దాడి జరిపి కేవలం ఉగ్రవాదులనే మట్టుబెట్టింది.. కానీ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాకిస్తాన్ మీద వున్న ప్రేమ భారత దేశం మీద లేదని, అలా పాకిస్తాన్ నీ ప్రేమించే వారు ఆ దేశానికే వెళ్ళి పోవచ్చని విజ్ఞప్తి చేశారు.. అలా వాలిపోయే వారికి తగిన ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉన్నానని రవిగౌడ్ తెలిపారు..



## మోత్కూర్ లో దేశం కోసం ప్రాణాలర్పించిన ఆర్మీ జవాన్ మురళికి ఘన నివాళి

వార్త మిర్రర్ మోత్కూర్ మే 10

జమ్ము కాశ్మీర్ లో భారత్ - పాకిస్థాన్ ఎదురుకాల్పులో (ఆపరేషన్ సింధూరం లో ....) దేశం కోసం ప్రాణాలర్పించిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ ఆకాల మృతి పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఈ మేరకు ఆర్మీ జవాన్ మురళి నాయక్ ఆకాల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరులోని స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం యుక్త వయసులో ప్రాణాలర్పించి..అమరుడైన బడుగు ,బలహీన వర్గాల చెందిన మురళి నాయక్ కుటుంబానికి 5 కోట్లు ఎక్స్ గ్రేషియా చెల్లించడంతోపాటు ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, స్థానికులు బోడ బాబురావు, పురుగుల మల్లయ్య, తదితరులు పాల్గోన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘన సన్మానం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 10చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డులో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పాలకవర్గం సభ్యులకు శనివారం జరిగిన సన్మాన కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హాజరై వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుడ్డేటి యాదయ్య, బక్క శ్రీనాథ్, మేడి యాదయ్య, బోయ రాము, తూర్పుంటి యాదయ్య, చింతల సాయిలు,లందగిరి భీమయ్య, మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం, మాజీ మండల అధ్యక్షులు దోనకొండ కృష్ణ, చంచల శ్రీనివాస్, సుధాకర్ బొడ్డు యాదయ్య, బొడ్డు పరమేష్,ఊదరి నరేష్ నవీన్ పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ ఉంటేనే రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులు అనడం సరికాదు

వార్తా మిర్రర్ మోత్కూర్ మే 10

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ తో ముడిపెట్టడం నిరుద్యోగ యువకులను మోసం చేయడమే అని మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు ఎగోడుతున్న పారిశ్రామికవేత్తలకు.బడా బాబులకు, కాంట్రాక్టర్లకు బ్యాంకులు,ప్రభుత్వాలు వత్తాసు పలుకుతూ వారు దొంగలు అని తెలిసిన వారు అడిగిందే తడువుగా వందల కోట్ల రూపాయలు ఎలాంటి పూచికత్తులు లేకుండా రుణాలు ఇస్తున్నప్పుడు బడుగు బలహీన వర్గాల వారికి రుణాలు ఇస్తానికి మాత్రం ప్రభుత్వాలు కొర్రీలు పెట్టడం ఏ మాత్రం సబబు కాదని ఆయన అన్నారు అంతేకాకుండా గతంలో తీసుకున్నటువంటి వ్యక్తిగత రుణాలకు ప్రభుత్వం ఇప్పుడు యువ వికాసం ఇచ్చే రుణాలకు మెలిక పెట్టే ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాం.కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్, మాజీ ప్రధాన కార్యదర్శి రధారపు మల్లేశం, సీనియర్ నాయకులు చిందం శ్రీనివాస్, లెల్లెల బాల నర్సయ్య, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు వేముల దశరథ, గుంటి సతీష్, పైళ్ల సతీష్, బండ నరసింహ,



సుతారపు వెంకన్న, కక్కరేని మల్లేష్, నాయని ఉపేందర్, ఈట్టబోయిన అంజయ్య, బత్తిని సతీష్, కడమంచి సైదులు, ఆళ్ల శివప్రసాద్, ముక్కాముల గణేష్, శ్యామల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## వీర మరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీ నాయక్ నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ మే 10:-( వార్త మిర్రర్)పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ వీర మరణం పొందిన గోరంట్ల మండలం గడ్డం తండా గ్రామపంచాయతీ లోని కల్లి తండాకి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ ఎం. మురళీ నాయక్ శనివారం రాత్రి మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సి కేతావత్ శంకర్ నాయక్ లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మహాత్మాగాంధీ విగ్రహం అక్కడ నుండి ఎన్ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు కొవ్వతుల ర్యాలీ నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ నాయకులు పి.రామలింగయ్య, సయ్యద్ మహబూబ్ అలీ, డి.స్కై ల్యాబ్ నాయక్, నూకల వేణుగోపాల్రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చిలుకూరు బాలు, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, ఎంఏ. సలీం, ఆరిఫ్, బెజ్జం సాయి, కొమ్ము శ్రీనివాస్, ఆర్కే, ఉబ్బపల్లి కాశయ్య, షేక్ అజహరుద్దీన్, ఎండి. మోయిజ్, అబ్దుల్లా, డి.రవితేజ, నాగునాయక్, బల్గురి శ్రీనివాస్, పి.వెంకన్న, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు జడ్పీటీసీలు కౌన్సిలర్స్, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్, ఎన్ఎస్ యుఐ, ఐఎన్టియు నాయకులు కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## యువత దేశ సేవకు రండి ఈనెల 11 నుండి

**ఇండియన్ ఆర్మీలో ప్రవేశం కోసం ఫిజికల్ ఉచిత శిక్షణ**

**ఇండియన్ ఆర్మీ లో చేరేందుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్న ఇండియన్ ఆర్మీ జవాన్ జక్కుల సీనయ్య**

**దేవరకొండ ముదిగొండ రోడ్డు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గ్రౌండ్ లో యువతకు ఉచిత శిక్షణ**

**దేశ భద్రత కోసం యువతను సైన్యంలో చేర్పించాలి**

**కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టిన ఇండియన్ ఆర్మీ జవాన్ జక్కుల సీనయ్య**



దేవరకొండ మే 10 వార్త మిర్రర్ :దేశ సేవకు రండి ఇండియన్ ఆర్మీ ఆహ్వానిస్తుందని అందుకోసం యువతను ఇండియన్ ఆర్మీలో చేరేందుకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చారు దేవరకొండ పట్టణానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ జక్కుల సీనయ్య. ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ దేశ సేవకు రండి ఇండియన్ ఆర్మీలో చేరండి అంటూ 12- 5- 2025 నుండి దేవరకొండ పట్టణంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రతిరోజు ముదిగొండ రోడ్డు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గ్రౌండ్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇండియన్ ఆర్మీలో చేరేందుకు మే 12 నుండి జూన్ 10 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న తరుణంలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఉచితంగా గ్రౌండ్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తనను సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ 8499993029



## మోడల్ స్కూల్ పీడీల సమస్యలపై సానుకూలంగా స్పందించిన సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి

దేవరకొండ మే 10 వార్త మిర్రర్ :::::::::

మోడల్ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు శనివారం సీఎం ప్రధాన ప్రజా వ్యవహారాల సలహాదారుడు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారి నివాసం లో పీడిల సమస్యల పరిష్కారం కోసం మాట్లాడడం జరిగింది. 12 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నపటికి ఉద్యోగ భద్రత లేదని, సకాలంలో వేతనాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, 254 జీవో ప్రకారం న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులకు తెలియజేస్తమని అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సతీష్ పాల్గొనడం జరిగింది.



## రాపర్తి బుచ్చయ్య గౌడ్ -రాములమ్మ వివాహ స్వర్ణోత్సవ వేడుక లో పాల్గొన్న-నీళ్ల బ్రదర్స్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన రాపర్తి బుచ్చయ్య గౌడ్ -రాములమ్మ వివాహ సర్వోత్సవాల వేడుకలో పాల్గొన్న నీళ్ల లింగస్వామి గౌడ్, నీళ్ల అశోక్ గౌడ్, నీళ్ల రమేష్ గౌడ్, నీళ్ల సాయి గౌడ్, నీళ్ల సాయి వంశి గౌడ్, పాల్గొన్నారు ఈ సందర్భంగా నీళ్ల లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ రాపర్తి బుచ్చయ్య గౌడ్ గీత కార్మికుడిగా కష్టనష్టాలను ఓర్చుకొని,తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. వార్త మిర్రర్ పత్రిక లో రాపర్తి బుచ్చయ్య గౌడ్ తమ పిల్లలకు చదువులకు కృషి చేయడం వార్త చదివి సంతోషపడ్డాను అన్నారు. 50 సంవత్సరాల స్వర్ణోత్సవం జరుపుకుంటున్న రాపర్తి బుచ్చయ్య గౌడ్ రాములమ్మకు శుభాకాంక్షలు తెలిపారు

# దండకారణ్యంలో ఆదివాసుల కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తుంది.

### ఆపరేషన్ కాగర్ ని వెంటనే నిలిపివేయాలి.





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 09

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక విజ్ఞాన కేంద్రం సిపియం ఆఫీసులో కావలి యాదయ్య అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు పార్టీల ప్రజా సంఘాల నాయకులు సామాజికవేత్తలు పాల్గొని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కురిమిద్దె శ్రీనివాసు సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పిఎసిఎస్ చింతల దామోదర్ రెడ్డి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బట్టుపల్లి అనురాధ, ఐలు జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ తడక మోహన్, సి ఐ టి యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం డి పాషా, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పు కృష్ణ, కట్టెల లింగస్వామి, తదితరులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మధ్యభారతంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల హననం జరుగుతుంది.ముఖ్యంగా దండకారణ్యంలో ఆదివాసుల కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని దశాబ్దాలుగా ఉవ్విళ్లూరుతుంది. అందుకోసమే ఆదివాసులను అడవి నుండి మాయం చేయాలనుకుంటుంది. ఆదివాసులకు అండగా నిలబడిన మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కూడా జరిగింది. అందుకోసం దేశ సరిహద్దుల్లో ఉండవలసిన లక్షల మిలటరీ సైన్యాన్ని మధ్యభారతంలో దింపి ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను హత్య చేస్తూ ఎన్కౌంటర్ పేరుతో కట్టుకథలు అల్లుతున్నారు. దండకారణ్యంలో నిక్షిప్తమై ఉన్న అపార ఖనిజ సంపదను దోచి కార్పొరేట్లకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఆదివాసులను హత్యలు చేస్తుంది, ఈ హత్యలు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరంగా మారి ప్రజాస్వామ్యాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ సమస్యకు శాంతి చర్చలే పరిష్కారం అని నమ్ముతూ పౌర సమాజం హక్కుల సంస్థలు ఇటు ప్రభుత్వాన్ని అటు మావోయిస్టు పార్టీని శాంతి చర్చలకు ముందుకు రావాలని కోరాయి. హక్కుల సంస్థల ప్రతిపాదనకు స్పందించిన మావోయిస్టు పార్టీ శాంతించింది. అందుకో సానుకూల వాతావరణం కల్పించేందుకు తాత్కాలిక కాల్పుల విరమణ సిద్ధమని నాడు నేడు కూడా ప్రకటించింది. ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలని సూచించింది. కానీ కేంద్ర ప్రభుత్వ స్పందించకపోగా పైగా తెలంగాణ చత్తీస్గఢ్ రాష్ట్రాల మధ్యన గల కర్రెగుట్టలపై భారీగా మిలటరీ ని మోహరించి, అడవిని చుట్టుముట్టాయి. ఈ పరిస్థితి ఆదివాసుల హననానికే దారితీస్తుందని మనకు స్పష్టంగా తెలుస్తుంది. ఇలాంటి ఆందోళనకర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరొక పక్క రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ తో తమకు ఎలాంటి సంబంధం లేదని చర్చలకు తాము సానుకూలంగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వంతో ఈ అంశంపై మాట్లాడుతామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కర్రెగుటలలో తన బలగాలను పంపి ఈరోజు వారి మరణాలకు కారణమైందని ఆరోపించారు. ఈరోజు కర్రగుట్టలో చనిపోయిన గ్రేహౌండ్స్ బలగాల మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు? ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్. సిపిఎం మండల కార్యదర్శి జి సైదులు. బి ఆర్ ఎస్ మండల నాయకులు ఉడుగు మల్లేశ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు. ఎస్ఎఫ్ఐ మండల జిల్లా కార్యదర్శి శ్రీను. సిపిఐ నాయకులు టంగుటూరి రాములు,టీజెస్ జిల్లా నాయకుల ఆంజనేయులు చారి, బీఎస్పీ మండల నాయకులు మాద రమేష్, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమోదించిన రాజకీయ తీర్మానాలు. 1. ఆపరేషన్ కాగర్ ని వెంటనే నిలిపివేయాలి. 2. కర్రే గుట్టల పైనుంచి పార మిలిటరీ బలగాలను ఉపసరించుకోవాలి. 3. శాంతిని నెలకొల్పేందుకు వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలి. 4. కేంద్ర ప్రభుత్వ మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి.



### పసిడి ప్రియులకు ఊరట..

## భారీగా దిగొచ్చిన బంగారం ధరలు..! ఇవాళ్టి ధరలు ఇవే..

సామాన్యులకు శుభవార్త..! గత కొన్ని రోజులుగా సామాన్యులకి చుక్కలు చూపిస్తున్న పసిడి పరుగులకు కాస్త కళ్లెం పడినట్లుగా ఉంది.. బంగారం ధరలు నేడు భారీగా తగ్గాయి. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో బంగారం ధరలు తగ్గాయి. యుద్ధ ప్రభావాలు కాకుండా ప్రపంచ మార్కెట్ సహజ ప్రవర్తన ధరల తగ్గుదలకు కారణం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. బంగారం కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తున్న వారికి ఇది గొప్ప గుడ్ న్యూస్ అంటున్నారు నిపుణులు.. ఎందుకంటే నేడు బంగారం ధర భారీగా తగ్గింది. ఈ రోజు తాజా బంగారం ధరలు ఎలా ఉన్నాయి? దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా ఉన్నాయో పూర్తి సమాచారం ఇక్కడ తెలుసుకుందాం....దేశంలో ఈ రోజు (శనివారం మే10న) 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,834లుగా ఉంది. అది 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.9,014లుగా ఉంది. అటు18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.7,375లుగా పలుకుతోంది. ఇకపోతే, దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..దేశంలోని ప్రధాన నగరాల్లో ఇవాళ్టి బంగారం ధరలు ఇలా ఉన్నాయి%ొచెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,140, 24 క్యారెట్ల రేటు రూ.98,340 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,140, 24 క్యారెట్ల ధర రూ.98,340 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,140, 24 క్యారెట్ల ధర రూ.98,340 గా ఉంది.విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,140, 24 క్యారెట్ల ధర రూ.98,340 గా ఉంది.వెండి ధరలు..ఇక ఇవాళ్టి వెండి ధరల విషయానికి వస్తే.. పసిడితో పాటే వెండి ధర కూడా దిగొచ్చింది. గ్రాము 110.90లు ఉండా, కిలో వెండి ధర రూ.1,10,900లుగా పలుకుతోంది.హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,10,900విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,11,100ఢిల్లీలో వెండి కిలో ధర రూ.98,900ముంబైలో రూ.98,900బెంగళూరులో రూ.98,900చెన్నైలో రూ.1,10,900 లుగా ఉంది.కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో 3.25 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 09 చౌటుప్పల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల(కేజీబీవీ) ఆవరణలో 3.25 కోట్ల వ్యయం తో కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు,శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి జూనియర్ కళాశాల ను నిర్మించే ప్రదేశాన్ని కలియతిరిగి పరిశీలించి నాణ్యతతో భవనాన్ని నిర్మించాలని కాంట్రాక్టర్ కు సూచన చేయడం జరిగింది. తనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూర్బా బాలికల పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన చుట్టుపక్కల వ్యక్తులు ఎవరైనా సర్వే చేయించి కబ్జాలను తొలగించి, కేటాయించిన పూర్తి స్థలాన్ని తీసుకోవాలని మండల చౌటుప్పల్ ఎమ్మార్వోకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.. చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో 23 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వెన్ రెడ్డి రాజు,మునుగోడు నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బత్తుల విప్లవ గౌడ్, ఉడుగు రమేష్, మోదుగాల రమేష్ గౌడ్, పాక చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.



### మే 15 వరకు పౌర విమానాల

## రాకపోకలపై ఆంక్షలు.. 32 విమానాశ్రయాలు మూసివేత!

ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. మే 15 వరకు పౌర విమానాల రాకపోకలపై ఆంక్షలు.. 32 విమానాశ్రయాలు మూసివేత! ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.అయితే, దేశవ్యాప్తంగా 24 విమానాశ్రయాలలో విమాన కార్యకలాపాలు శనివారం (మే 10) వరకు మూసివేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం (మే 8) ప్రకటించింది. కానీ పాకిస్తాన్ నుండి నిరంతర దాడులు జరిగిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తేదీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.మే 15 వరకు కేంద్ర ప్రభుత్వం మూసివేయాలని నిర్ణయించిన 24 విమానాశ్రయాలలో చండీగఢ్, శ్రీనగర్, అమృత్సర్, లూధియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, జమ్మూ, బికనీర్, లేహ్, పోర్‌బందర్ సహా అనేక ఇతర విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలన్నీ భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నగరాల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, భద్రత దృష్ట్యా ఇవన్నీ మూసివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.భారతదేశం-పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, అనేక విమానయాన సంస్థలు ప్రయాణీకులకు ప్రయాణ సలహాను జారీ చేశాయి. విమానాశ్రయ మూసివేతలు, పెరిగిన భద్రతా ప్రోటోకాల్‌ల గురించి ప్రయాణీకులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని కోరుతూ కంపెనీలు సలహాలు జారీ చేశాయి.ఎయిర్ ఇండియా శుక్రవారం (మే 9) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. “విమానయాన అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల మూసివేత ప్రస్తుతానికి కొనసాగుతుంది. ఇంతలో, జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే అన్ని విమానాలు గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు రద్దు చేయబడ్డాయి” అని ఎయిర్‌లైన్ కంపెనీ పోస్ట్‌లో రాసింది. “ప్రస్తుత సమయంలో, ప్రయాణానికి చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను కలిగి ఉన్న వినియోగదారులందరికీ ప్రయాణ మార్పు లేదా టికెట్ రద్దుపై పూర్తి వాపసు విషయంలో ధరపై ఒకేసారి తగ్గింపు ఇవ్వడం జరుగుతుంది” అని కంపెనీ పేర్కొంది.అదే సమయంలో, మే 15 వరకు 24 నగరాల్లో విమానాశ్రయాలు మూసివేయంతో విమానాల రద్దుకు సంబంధించి విమానయాన సంస్థ ఇండిగో కూడా ఒక పోస్ట్‌ను షేర్ చేసింది.

# వ్యాపారంలో విజయానికి పంచతంత్రం..వారెన్ బఫెట్ చెప్పిన ఐదు సూత్రాలు

ప్రతి ఒక్కరూ తాము ఉన్నత స్థాయికి ఎదగాలని, డబ్బులు బాగా సంపాదించాలని, వ్యాపారంలో ప్రగతి సాధించాలని కోరుకుంటారు. ఆ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి రేయింబవళ్లు కష్టబడతారు. వారిలో కొందరు విజయతీరాలకు చేరుకుంటారు. మరికొందరు మధ్యలోనే ఆగిపోతారు. ఏదైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రమశిక్షణ, ఓర్పు, సహనం, ముందు చూపు అవసరం.మన కళ్ల ముందే విజయాలు సాధించిన వ్యక్తులు మనకు ఆదర్శంగా నిలుస్తారు. వారిలో అమెరికాకు చెందిన వ్యాపారవేత్త వారెన్ బఫెట్ ఒకరు. ఆయన పెట్టుబడి దారుడు, పరోపకారి, బెర్క్ షైర్ హాత్ వే కంపెనీ చైర్మన్. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల్లో ఒకరు. మంచి పెట్టుబడులు పెట్టాలంటే తెలుసుకోవాల్సిన ఐదు విషయాలను ఆయన వెల్లడించారు. ఆ విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.డబ్బును పోగొట్టుకోకూడదుమూలధనాన్ని రక్షించుకోవడం పెట్టుబడిదారుల ప్రధాన బాధ్యతని బఫెట్ తెలిపారు. డబ్బును పోగొట్టుకుంటే మీరు రేసులో వెనుకబడిపోతారు. దాని నుంచి కోలుకోవడం కష్టంగా మారుతుంది. ఒక స్టాక్ లో 50 శాతం నష్టపోతే, మరో దానిలో లాభాలు సంపాదించాలి. ముఖ్యంగా పెట్టుబడిలో నష్టాలను నివారించడానికి కష్టబడి పనిచేయడమే సరైన మార్గమని ఆయన నమ్మకం.కంపెనీల కొనుగోలుఎక్కువ డబ్బులు పెట్టి ఒక మంచి కంపెనీని కొనడం కంటే, తక్కువ డబ్బులతో మధ్యస్త కంపెనీ కొనడం ఉత్తమమని బఫెట్ చెబుతారు. దీని వల్ల తక్కువ ధరకు నాణ్యత కలిగిన కంపెనీలో పెట్టుబడి పెట్టే అవకాశం కలుగుతుంది. ఇది వ్యాపార రంగంలో పెద్ద మార్పును తీసుకువస్తుంది. దీర్ఘకాలంలో లాభాల బాటలో పయనించే అవకాశం కలుగుతుంది.ఇవి కూడా చదవండభావోద్వేగాలను దూరంగా ఉండడం పెట్టుబడి దారుడి ప్రధాన లక్షణం. దీనినే బఫెట్ వ్యతిరేక పెట్టుబడి కళగా అభివర్ణించారు. మార్కెట్ బాగున్నప్పుడు ధరలు పెరుగుతాయి. దీని వల్ల నష్టాలు కలుగుతాయి. అయితే భయాందోళనలు తలెత్తినప్పుడు స్టాక్ ల ధరల తగ్గే అవకాశం ఉంది. ఆ సమయంలో మంచి డీల్ లను అందుకోవచ్చు.ఓర్పుపెట్టుబడిదారుడికి ఓర్పు అనేది ఛ్చాలా అవసరం. పెట్టుబడి పెట్టిన వెంటనే లాభాల కోసం ఆలోచించడం సరి కాదు. మంచి కంపెనీలో ఏళ్ల తరబడి డబ్బులను నిల్వ ఉంచాలి. అసహనంగా ఉండే వారు తరచూ అధిక ధరలకు స్టాక్ లను కొనుగోలు చేసి, మార్కెట్లు పెరిగినప్పుడు తక్కువ ధరకు అమ్మేస్తారు. తద్వారా ఓపికతో వేచి ఉండే ఇన్వెస్టర్లు లాభాలు పొందుతారు.కొత్త మార్గాలుడబ్బులను సంపాదించడానికి నిరంతరం కొత్త మార్గాలను అన్వేషించాలి. ఒక రకంగా చెప్పాలంటే నిద్ర పోతున్నప్పుడు కూడా డబ్బు సంపాదించడానికి మార్గం ఆలోచించాలి.



లేకపోతే మీరు చనిపోయే వరకూ పని చేస్తూనే ఉంటారని వారెన్ బఫెట్ చెప్పారు. అంటే స్టాక్ లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో డబ్బులను ఇన్వెస్ట్ చేయాలి. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా అవి పెరుగుతూనే ఉంటాయి. కొత్త మార్గాలను అన్వేషించడం పెట్టుబడి దారుడికి చాలా అవసరం.

### ఆ పథకంలో పెట్టుబడిని ముందుగానే

## ఉపసంహరిస్తున్నారా? జరిమానా బాదుడు తప్పదంతే..

భారతదేశంలోని పెట్టుబడిదారులు నమ్మకమైన రాబడి కోసం చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడిని ఇష్టపడుతూ ఉంటారు. అయితే బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లు తగ్గుతున్న సమయంలో ప్రభుత్వ మద్దతుతో కూడిన చిన్న పొదుపు పథకం అయిన సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్)లో పెట్టుబడి పదవీ విరమణ పొదుపులు చేసే వారికి అనువుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ పథకంలో మన పెట్టుబడికి ముందస్తుగా ఉపసంహరిస్తే జరిమానా బాదుడు తప్పదని నిపుణులు చెబుతున్నారు.దేశంలో చాలా మంది పదవీ విరమణ తర్వాత సౌకర్యంగా జీవించడానికి ముందు నుంచే పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. వ్యక్తులు తక్కువ రిస్క్ ఉన్న పథకాల్లో పెట్టుబడి పెట్టి వారి పదవీ విరమణ అవసరాలను తీర్చడానికి స్థిర వడ్డీ ఆదాయంపై ఆధారపడతారు. ప్రస్తుతం అన్ని చిన్న పొదుపు పథకాలో ఎస్‌సీఎస్ఎస్ సంవత్సరానికి అత్యధిక వడ్డీ రేటు 8.20% అందిస్తోంది. ఈ వడ్డీని త్రైమాసికానికి ఒకసారి ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పని దినాన నేరుగా పొదుపు ఖాతాలో జమ చేస్తారు.